# Second Foreign Office Consultations between India and Guatemala

May 05, 2021

# భారత్ మరియు గ్వాటెమాలా మధ్య రెండో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

మే 05, 2021

1. భారత్ మరియు గ్వాటెమాలా మధ్య రెండో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఓసీ) 05 మే 2021న వర్చువల్‌గా జరిగాయి. భారత బృందానికి Ms. రివా గంగూలీ దాస్, సెక్రటరీ (తూర్పు) సారథ్యం వహించగా, గ్వాటెమాలా బృందానికి గ్వాటెమాలా విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి గౌరవనీయ శ్రీ కార్లోస్ రమిరో మార్టినెజ్ సారథ్యం వహించారు.

2. ఎఫ్ఓసీ సందర్భంగా రెండు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల సాంప్రదాయం కొనసాగుతుండటపై ఇరు పక్షాలు హర్షం వ్యక్తం చేశాయి. అలాగే రాజకీయ, ఆర్థిక, సాంస్కతిక, వాణిజ్య, దౌత్యపరమైన తదితర అన్ని అంశాల్లోనూ ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షించాయి. వ్యవసాయం, సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్షం, ఇంధనం, విద్య, ఆరోగ్యం, సాంప్రదాయ వైద్యం మరియు పర్యాటక రంగాల్లో సహకారాన్ని మరింతగా పెంపొందించుకునే అవకాశాలపై చర్చించాయి.

3. ఇరు పక్షాలు కోవిడ్ 19 పరిస్థితిపై చర్చించాయి. మహమ్మారిపై పోరులో గెలిచేందుకు, ఆర్థిక రికవరీ సాధించేందుకు ప్రపంచ దేశాల సహకారం, సంఘీభావం కీలకమని ఉద్ఘాటించాయి. ఔషధాలు, టీకాల సరఫరా సహా గతేడాది గ్వాటెమాలాతో పాటు ఎల్ఏసీ ప్రాంతంలోని ఇతర దేశాలకు తోడ్పాటు అందించడంలో భారత్ కీలక పాత్ర పోషించడాన్ని గ్వాటెమాలా బృందం కొనియాడింది.

4. భారత్-గ్వాటెమాలా సంబంధాల్లో వాణిజ్యం కీలకమైనదని ఇరు పక్షాలు ఉద్ఘాటించాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం వృద్ధి చెందుతుండటంపై

సంతృప్తి వ్యక్తం చేశాయి. 2019-20లో ఇది 314.27 మిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో భారత్ ఎగుమతుల విలువ 291.32 మిలియన్ డాలర్లుగా ఉండగా, దిగుమతుల విలువ 22.95 మిలియన్ డాలర్లు. వాణిజ్య సంబంధాలను మరింతగా పెంచుకునేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఇరు పక్షాలు అభిప్రాయపడ్డాయి.

5. ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా ఇరు దేశాల ముఖ్యమైన అంశాలపై రెండు పక్షాలు తమ తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నాయి. బహుళపక్ష అంశాలపై సహకారాన్ని పటిష్టం చేసుకునేందుకు అంగీకరించాయి. భారత్, ఎస్ఐసీఏ మధ్య సంస్థాగతంగా బంధం పటిష్టంగా ఉండటంపై హర్షం వ్యక్తం చేశాయి. ఇరు పక్షాలకు అనువైన తేదీలో తదుపరి భారత్-ఎస్ఐసీఏ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించేందుకు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**మే 05, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.